రామడుగు: వెలిచాలలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్, తదితరులు

గంగాధర: గట్టుభూత్కూర్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ విజేందర్‌రెడ్డి, గ్రామస్తులు

కొత్తపల్లి: మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ రాజు, కౌన్సిలర్లు, అధికారులు

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

చొప్పదండి: కొలిమికుంటలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్, వార్డుసభ్యులు, అధికారులు

రాంనగర్, సెప్టెంబర్ 2: జిల్లా వ్యాప్తంగా సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా, కరీంనగర్‌లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గాంధీ చిత్రపటానికి పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు, పోలీసు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఆర్ఐలు ఎం సురేశ్ (అడ్మిన్), ఎస్ శేఖర్ బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, అక్టోబర్ 2: కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి చైర్మన్ రుద్ర రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు వాసాల రమేశ్, మాను పాటి వేణుగోపాల్, గున్నాల విజయ-రమేశ్, ఎస్‌కే నాజియా బాబా, గండు రాంబాబు, చింతల సత్యనారాయణరెడ్డి, నాయకులు జెర్రిపోతుల శ్రీకాంత్, వేముల శేఖర్, స్వర్గం నర్సయ్య, కట్ల సుధాకర్, బాపూజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు. కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ పిల్లి శ్రీలత పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, అధికారులు స్పందన, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యోగులు సరితారెడ్డి, రాజమల్లయ్య, గౌతమి, లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కత్తి శ్రీనివాస్‌గౌడ్, వడ్లకొండ పరశురాములు, శ్రీకాంత్, దినేష్, సతీశ్ పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, అక్టోబర్ 2: ఆర్టీసీ బస్టాండ్‌లోని సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి డిప్యూటీ ఆర్ఎం చందర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ వెంకటేశ్వర్‌రావు, డీఎంలు మల్లయ్య, మల్లేశం, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, ఈడీ కార్యదర్శి యుగేంధర్, పీఆర్వో మల్హార్‌రావు పాల్గొన్నారు. కోతిరాంపూర్‌లోని గాంధీ విగ్రహానికి ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు.

కలెక్టరేట్, అక్టోబర్ 2: పిల్లలు గాంధీ చూపిన అహింస వాదాన్ని తమ జీవన విధానంగా అలవర్చుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు అనుమాండ్ల శోభారాణి పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కపిల్ బాలకుటీర్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించగా, ఆమె హాజరై మాట్లాడారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు రేండ్ల కళింగశేఖర్, విజయ్, రాధ, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ రమేశ్, ట్రస్టు సూపరింటెండెంట్ కృష్ణవేణి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, కోతిరాంపూర్ సెక్టార్ పరిధిలోని పోచమ్మవాడ, లక్ష్మీనగర్, అశోక్‌నగర్, పాతబజార్, కట్టరాంపూర్, తదితర ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, వజ్ర, లత, వీణ, అరుణ, తార, జ్యోతి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ గోపి

కరీంనగర్ రూరల్: అక్టోబర్ 2: మండలంలోని నగునూర్ గ్రామంలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ ఉప్పు శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. మొగ్దుంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని గాంధీ విగ్రహానికి సర్పంచ్ జక్కం నర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి సల్మాన్‌ఖాన్, ఉపసర్పంచ్ కుక్కట్ల తిరుపతి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. దుర్శేడ్‌లో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ గాజుల వెంకటమ్మ పూల మాల వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి, అక్టోబర్ 2: చొప్పదండి పట్టణంలోని గాంధీ విగ్రహంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి చైర్‌పర్సన్ గుర్రం నీరజ-భూమారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతి, దండె జమున, మేనేజర్ ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు. కొలిమికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ తాళ్లపల్లి సుజాత-శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ తోట కోటేశ్, ఉప సర్పంచ్ సత్తు తిరుపతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేశ్, సత్తు పరశురాములు, సత్తు తిరుపతి, నెల్లి శంకరమ్మ, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మల్యాల మహేందర్, మాజీ సర్పంచులు తోట ప్రభాకర్ రెడ్డి, కనకయ్య, సీఏలు తాళ్లపల్లి గంగ, మల్యాల సునీత, అంగన్‌వాడీ టీచర్లు సత్తు మల్లీశ్వరి, మల్యాల లావణ్య, మార్కెట్ డైరెక్టర్ తిరుపతి, ఆశాలు, కనకయ్య, సత్తు మోహన్, తోట రాజయ్య, లచ్చయ్య, శ్రీను, తుమ్మ ప్రశాంత్, రాజు, గజ్జెల కనకయ్య, సత్తు సత్తయ్య, పొత్తూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రామడుగు, అక్టోబర్ 2: వెలిచాల గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పాలకవర్గ సభ్యులు, జీపీ సిబ్బందితో కలిసి సర్పంచ్ వీర్ల సరోజన పూలమాల వేసి నివాళులర్పించారు. గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలో గాంధీ విగ్రహానికి లయన్స్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వెలిచాలలో ఉప సర్పంచ్ పూదరి వెంకటేశ్, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు, వార్డు సభ్యుల, మహిళా సంఘాల నాయకులు, ఆశ కార్యకర్తలు, గోపాల్‌రావుపేటలో లయన్స్‌క్లబ్ సభ్యులు కర్ర ప్రభాకర్‌రెడ్డి, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, మచ్చ గంగయ్య, చాడ దామోదర్‌రెడ్డి, ముదుగంటి సత్యనారాయణరెడ్డి, పాకాల మోహన్, బేతి రాజిరెడ్డి, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధర, అక్టోబర్ 2: మండలంలోని 33 గ్రామాల్లో గాంధీ చిత్రపటానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్ర పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, తదితరులు

ఆర్టీసీ బస్టాండ్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ ఆర్ఎం చందర్‌రావు, అధికారులు

కొత్తపల్లి: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీలత, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది

గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీ సుబ్బారాయుడు

గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గ్రంథాలయ చైర్మన్ అనిల్‌కుమార్

కరీంనగర్ రూరల్: నగునూర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ ఉప్పు శ్రీధర్

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, అక్టోబర్ 2: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన తూడి లక్ష్మీనర్సవ్వ ఇటీవల మృతి చెందారు. నాయకుడు తూడి లచ్చయ్య రూ. 5 వేలు, 25 కిలోల బియ్యం పంపించారు. కాగా, తూడి లచ్చయ్య యువసేన సభ్యులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నగదు అందజేశారు. నగదు పంపించిన లచ్చయ్యకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గంగాధర, అక్టోబర్ 2: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన లెంకల మల్లయ్య మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సముద్రాల అజయ్ సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ నాయకులు సురుకాని శ్రీనివాస్, పెద్ది మహేశ్, మహేశ్, బావు ప్రశాంత్ తదితరులున్నారు.

పేద ముస్లింలకు బియ్యం పంపిణీ

రామడుగు, అక్టోబర్ 2: మండల కేంద్రానికి చెందిన ఎన్నారై తోట సత్యం సోమవారం గ్రామానికి చెందిన 15 నిరుపేద ముస్లిం కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం చందా పోచాలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తోట సత్యంకు ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు.



సంజీవ్‌ను సన్మానిస్తున్న యూత్ నాయకులు

ఆర్మీ విశ్రాంత జవాన్‌కు సత్కారం

గంగాధర, అక్టోబర్ 2: మధురానగర్ గ్రామానికి చెందిన ఆర్మీ విశ్రాంత జవాన్ బక్కశెట్టి సంజీవ్‌కుమార్‌ను హనుమాన్ యువజన సంఘం సభ్యులు సోమవారం శాలువాలతో సత్కరించారు. యూత్ సభ్యులు రాజిరెడ్డి, వేముల భాస్కర్, మిట్ట నర్సయ్య, దాతు అంజయ్య, రాంశెట్టి తిరుపతి, తూము తిరుపతి, పెంచాల చందు, రాగల్ల రమేశ్, పెరుక గవాస్కర్, తూం కరుణాకర్, తూం వినయ్, పుల్లెల రవి, తూం రవి, కడార్ల అచ్యుత్, మల్లేశం తదితరులున్నారు.